# పరిష్కారం ★

పులిపాక
సత్యనారాయణ

ఇంట్లో వున్నంతసేపూ సూర్యనారాయణ మనస్సు చెదిరిపోతూండేది. గుండె దడగా కొట్టుకునేది. నిద్రపట్టేది కాదు. నీరు వూరినట్టుగా ఆలోచనలు వూరుతూండేవి. మొగవాడికెప్పుడూ రోగం చింత. అదొరకమైన చింతతో అతగాడు ఏనిమిషానికే జబ్బు వస్తుందోనని మందులు తినేవాడు. ఆరోగ్యంతోకూడిన అతని శరీరం వాటికే తీరుగానూ మారేది కాదు.

ముఖ్యంగా అతగాడ్ని పట్టుకున్న చింత యింటి విషయం, ఇంట్లోవున్న సామానువిషయం, ఎలాగైనా రెండోరకం పెళ్ళి సమస్య. అ దీమధ్య వేసవిలో జరిగిపోయింది. మరో రెండు మాసాలకు భార్య కాపరానిక్కూడా వస్తుంది!

చెడిపోయిన టైపురైటర్, నాలుగుకుర్చీలు, రెండుమంచాలు, క్యాంపుకాట్ వొకటి, చిల్లులు పడిన పాత్ర సామాను.

పోతే, శిథిలావస్థలో పడుతున్న ఇల్లు! ఇంకా చెడిపోబోతున్న గ్రామఫోను, రీడ్సు తొడలేచిన హార్మోనియం! బోలెడు పాతగుడ్డలు. (పింగాణీ గిన్నెలమ్మేవాడు పాతగుడ్డలు తీసుకోని పళ్ళు పిండుకునే పళ్ళెం, సాంబ్రాణీలు వెలిగించుకునేందుకు వొకటీ్రి మొదలైనవి యిచ్చాడు! ఆ బాధలేదు.)

దానాధర్మం చేద్దామా అంటే మనసొప్పదు.

అమ్మేద్దామా అనుకుంటే పావలాకీ బేడకీ అడుగుతారు. తిందామా అంటే, తినే వేమీ కావు. బాగుచేద్దామా అంటే, దానిగ్గాను ఖర్చుపెట్టేపైకంతో కొత్తవే వచ్చేట్టున్నై.

నిశ్చలంగా యింట్లో పడివుంటే నేమో తెగని చీదరపుట్టిస్తయి, ఎలా చావటం?

సరే-ఇల్లు, నాలుగైదు వందలు మనవి కావనుకుంటే కాని బాగుపడదు. వచ్చే చలికాలానికి వదిలిపెట్టాలి ఆ విషయం. సూక్ష్మంగా సున్నం చేయించి షోగ్గా క్రయిస్టు, గాంధీ, టాగూరు బొమ్మలు తగిలించి ఇంటివిషయం మానుకున్నాడు. ఐనా అదో కనపడని గాయం! తీరనికోర్కె.

ఇంతలో పనిమంతురాలు కాని భార్య వచ్చే

సింది...పొరపాట్న కాని గ్రహపాట్న కాని పింగాణీ సామానులు భూదేవి కాహుతి అయింది. ఇంట్లో కాచుకొని తాగే బదులు వొకణా పారేసి ఆ కాఫీ బజార్లోనే తాగితే మేలు అనుకున్నాడు సూర్యనారాయణ. దాంతో మదనపడటం మానుకున్నాడు.

మరి టైపురైటర్, కుర్చీలు...వాటి మాట!

"ఏంచేద్దాం వీట్ని?" అన్నాడు భార్యతో ఒకరాత్రి.

"ఇనుము కొంటామని వస్తారే, వాళ్ళ కమ్మేద్దాం" అన్నదామె.

"ఇప్పుడు వాళ్ళుకూడా రావటంలేదు" అన్నాడు సూర్యనారాయణ.

"హార్మోనియం!"

"బాగు చేయించండి. నే న్నేర్చుకుంటాను"

సూర్యనారాయణకు భార్యమీద అసహ్యం పుట్టింది. అంత ఆర్థిక పరిస్థితి తెల్సుకోకుండా వున్నదేమిటి తన భార్య అని!

"కుర్చీలు?"

"మా నాన్నగారు వస్తారు, అన్నయ్యలొస్తారు, యింకా—"

"ఇవ్వి బాగుచేయించి వాళ్ళక్కూడు పెట్టి కూచోమనాలి కదూ?—

"గ్రామఫోను!"

"అక్కర వస్తుంది. నలుగురు ముత్తయిదువుల్ని పిలిస్తే అప్పుడు వినొచ్చు!"

"మంచాలు?"

"బాగుంది."

"అన్నిట్నీ అమ్మెయటమే బాగా కనిపిస్తున్నది"

"దానికి నన్నడగటం దేనికి?"

"పాత్రసామాన్లు?"

"మాటే యుంచాలి."

"అమ్మేస్తా."

"అమ్మెయండి".

"నాకు ఆలోచన చెప్పేవాళ్ళే లేరు..... ఎందుకు?"

# కోహిమానుండి కాబాకు, అవతలకు

ఇండియాపై జాపనీస్ దండయాత్ర ఘోరపరాజయం పొందింది. వారు ఒకానొకప్పుడు గర్వంగా చెప్పుకొన్న సైన్యాలు యిప్పుడు పలాయనమంత్రం పఠిస్తున్నాయి. ఇండియాగడ్డనుండి కడపటి జపాను సైనికుడు తరిమివెయ్యబడ్డాడు... ఇప్పుడు యుద్ధం ఇండియా సరిహద్దులకు అవతల జరుగుతూవుంది. మనదండయాత్ర బర్మాలోపలకు జరుగుతూవుంది.

కోహిమాయుద్ధంనాటినుండి మనపరిస్థితిలో మంచిమార్పు కలిగింది. కోహిమానుండి కాబాకు, అవతలకూ మార్గము సుదీర్ఘము. అయితే, అది విజయమునకు దారి.

## టామూ

కీలకస్థానమైన టామూ కొన్నినెలల్క్రిందట మళ్ళీ మన వశమయింది. బర్మా యుద్ధచరిత్ర చాలాభాగం దీనితో సంబంధించింది. ఇక్కడ విశేషంగా పోరాటాలు జరిగాయి. జపానువారు చిండ్విన్ దాటినతరువాత మొదట పట్టుకున్న వాటిలో యిది ఒకటి. ఇది తమవశంకావడంతో వారు తమశక్తిని అత్యుక్తిగా చెప్పుకున్నారు. ఈనాడు, జపానువారి ఎముకలపోగులు టామూ పంటభూములలో వెదజల్లబడివున్నాయి.



మన వీరసైనికులు శత్రువులకు ఘోరనష్టాలు కలిగించి ఓడించారు. "భగవంతుని బిడ్డలము. మనలను జయించగలవారు లేరు" అని టోకియో రేడియో పొగరుబోతుతనంగా ప్రగల్భాలుకొట్టడం మానుకుంది.

మనం జపానువారిని కొట్టగలమని మన సైనికులు ఋజువుచేశారు......

# ఇప్పుడు మనం వారిని తిరుగకొట్టుతున్నాము

దేశీయ యుద్ధరంగ ప్రచురణ

AAA 1331 A TG

ANANDAVANI 8-4-45

సూర్యనారాయణ కొంచెసేపు మతి స్థిరం లేక పోయింది. చలికాలమొచ్చింది, భార్య పుట్టింటికి పోయింది. చేతికి డబ్బు వచ్చింది.

ఒకరాత్రి సూర్యనారాయణ తీవ్రంగా ఆలోచించాడు. మర్నాడు ఇంటివిషయమై సిమెంటూ, సున్నం, అదీయిదీ కావాలని అటూయిటూ తిరిగాడు. ఇల్లు మొదలు పెట్టించాడు.

పెంకులు పగులుతున్నై, బూజు దులుతున్నది. సామాను క్షణక్షణానికి ట్రాన్సఫర్ అవుతున్నది. ఈ పాడు సామానుమీద సూర్యనారాయణ ఆలోచించాడు.

నాలుగురోజుల్లో యిల్లు కొత్త దౌతుంది. ఆ హంగుకి తగిన సామాను అవసరం, కనుక?—

మళ్ళీ సూర్యనారాయణ మతి చలించింది. వీట్ని బాగుచేయించాలా అమ్మేయాలా? చెడగొట్టించటానికి బంగారంకాదు. ఆ ప్రశ్న వచ్చినపుడు సూర్యనారాయణ దగ్గేవాడు.


ఇల్లు బాగయింది. సున్నం కొడుతున్నారు, దొడ్లో మెఱక తోలించాడు. పూనాకు ఉత్తరాల కోసం వ్రాశాడు. అన్నీ అయిపోతున్నై. ఫైరు కూడా వచ్చింది. మొగాడు ఉద్భవించాడని! ఆ పాత సామానుమటుకు అలానే వుంది. ముందు షాటన్నిటినీ వో గదిలోకి పంపించాడు, పొరపాట్నయినా ఆగది తెరచిచూడడు.

పోనీ సగం అమ్మి ఆ డబ్బుతో సగం బాగుచేయిస్తే అనుకున్నాడు. "ఏమైనా ఆసామా న్నీది దానిమీద నీకోపం అనవసరం ఆ గదితలుపులు తెరిచివుంచు, లేకపోతే తుప్పుపట్టి చెడిపోతై" అన్నది భార్యకల్లో కనిపించి.

మర్నాడు సూర్యనారాయణ వాటన్నిటినీ బజారుకు తోలించి ఏరకానికి ఆరకం కొట్లో కూచోని అమ్మేసి యింటికి యాభైరూపాయలు తెచ్చుకున్నాడు.

అమ్మయ్య! ఆసాయంత్రం అతనిమనస్సు సంతోషంగా వుండిపోయింది. కబ్బురు వెళ్ళాడు, పోకరాటలో ఆ యాభైపోయినై!


# చక్కని కురులు



మీరు ప్రక్కపాపిడ తీసికొన్నను మధ్య పాపిడ తీసికొన్నను వ్రేలాడు జడవేసికొన్నను జడ వేసికొని చుట్ట చుట్టుకొన్నను లేక ఊరకనే చుట్ట చుట్టుకొన్నను మరే విధముగా నలంకరించుకొన్ననుఅందమగు విస్తారమయిన కురులు ముఖ్య అవసరము. కేశవర్ధని సమృద్ధిగా అందమైన కేశములను పెంచును.

సహజ సౌందర్యము దేవుని ప్రసాదము. అయితే కురుల అందమును కృషిచేసి మీరు కేశవర్ధని వల్ల పొందవచ్చును.

చిన్నతనములోనే కేశముల ఆరోగ్యమునకు, కురుల అందమునకు కేశవర్ధనితో పునాది వేయుడు. కేశవర్ధనీ కటాక్షములచే పెంపొందని కేశములు లేవు. ఎట్టికురులనైనను వృద్ధి చేయును.

## కేశవర్ధని

కేశవర్ధని అ. 12. కేశవర్ధని [illegible] 12.

ప్యాకింగు, పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరకును లేక

## సౌత్ యిండియా కెమికల్స్,

ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.